www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ కేంద్ర హెూం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

యాదాద్రి భువనగిరి | శనివారం 01, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 164 | పేజీలు: 08 | వెల: 5/



## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సిఎం రేవంత్, మంత్రులు తదితరుల హాజరు



**హైదరాబాద్,అక్టోబర్31 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజర య్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో..

## బీజేపీ-బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం

- రంగా బిల్లా, బీఆర్ఎస్ నాయకులు వస్తే వాతలు పెట్టండి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- మైత్రీవనంలో అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం
- వెంగళరావు నగర్ కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్

**హైదరాబాద్,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** రాజకీయాల్లో ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం వచ్చినప్పుడు మనతో ఉండే వారిని గెలిపించుకోకుంటే చారిత్రక తప్పిదం అవుతుంది. బీఆర్ఎస్ నేతలు సెంటిమెంట్ అంటున్నారు. ఉపాధి కోసం నగరానికి వచ్చిన పేదలకు అండగా నిలిచిన నాయకుడు పి.జనార్ధన్ రెడ్డి. ఆయన మరణించినప్పుడు ఆయన కుటుంబ సభ్యుడిని నిలిపితే, ప్రతిపక్ష బీజేపీ నాయకులు, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పోటీ లేకుండా ఏకగ్రీవానికి ఒప్పు కున్నారు.కానీ ఏకగ్రీవానికి ఏమాత్రం అంగీకరించనది బీఆర్ఎస్ నాయ కులు, కేసీఆర్ కాదా? నగరానికి గోదావరి నీరు తెచ్చిన ఘనత పీజేఆర్ ది.

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచిన శ్రీగణేష్ ఏడాదిలోనే 4 వేల కోట్ల అభివృద్ధి చేశారు. గత పదేళ్లు మున్సిపల్ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉన్నది బీఆర్ఎస్ నాయకులు ఏం చేశారు? ఇక్కడ అభివృద్ధిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. బీజేపీ– బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం. బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీ ని గెలిపించారు. ఏనాడైనా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ఇక్కడకు వచ్చారా? కార్పెట్ బాంబింగ్ చేస్తామని బీజేపీ నాయకులు అనడం సిగ్గుచేటు. పదేళ్లలో సన్న బియ్యం ఇచ్చా రా? బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చారా? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తే ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం రద్దు అవుతుంది. ఓట్లు అడగడానికి రంగా బిల్లా, బీఆర్ఎస్ నాయకులు వస్తే వాతలు పెట్టండి. మూడుసార్లు గెలిచిన నాయకుడు ఏ రోజైనా అసెంబ్లీలో మాట్లాడాడా?నవీన్ యాదవ్ గెలిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుంది.

మిగతా 2లో..

## వాళ్లను స్తంభానికి కట్టేసి అడగండి

- మీకు ఒక సిపాయి మీకు కావాలా? వద్దా?
- సీఎం రేవంత్ రెడ్డి ఎల్లారెడ్డిగూడ కార్నర్ మీటింగ్

**హైదరాబాద్,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** సాయంత్రం ఆరు గంటల నుంచి ఆడ బిడ్డలు పలికే స్వాగతం చూస్తుంటే నవీన్ యాదవ్ గెలుపు ఖాయమైంది..మెజారిటీనే లెక్క. ఏనాడైనా మీ ప్రాంతానికి రంగా బిల్లా లైన బావబావమరుదులు వచ్చారా? ఇప్పుడు వచ్చి ఆటోలు ఎక్కి తిరుగుతున్నరు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించే బాధ్యత మాది.

మిగతా 2లో..

## కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే ఆరు గ్యారెంటీలు అమలు

- జూబ్లీహిల్స్ తీర్పుతో కాంగ్రెస్‌కి బుద్ధి
- షేక్‌పేట రోడ్ షోలో కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజలు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్‌కి బుద్ధి వస్తుందని, కాంగ్రెస్ పరాజయం తప్పదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలు, ఘోరాలపై ఆగ్రహంగా ఉన్న ప్రజానీకం ఆ పార్టీని తిరస్కరిస్తారని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో జరిగే ఎన్ని కల్లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే రాష్ట్ర ప్రజలకు ఆ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేవలం ఓటమి

మిగతా 2లో..



## ఏడాదిపాటు పటేల్ జయంతి ఉత్సవాలు

- కాంగ్రెస్‌కు నెహ్రూ ఒక్కరే నేత
- ఇతర నేతలను పట్టించుకోని పార్టీ
- యూనిటీ రన్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన యూనిటీ రన్‌లో వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు

మిగతా 2లో..

## ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

- మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు
- కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు
- మీడియాతో మంత్రి అజారుద్దీన్

**హైదరాబాద్,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):**



మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృత జ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లా డారు. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి

మిగతా 2లో..



## ఎకరా పంట నష్టానికి 10వేలు చెల్లింపు

- అధికారుల్లో సమన్వయ లోపం
- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5 లక్షల పరిహారం
- ఇసుక మేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష

**హనుమకొండ,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజా ప్రతినిధుల వద్దకు వచ్చిన

మిగతా 2లో..



## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల
- నిధుల విడుదల చేస్తూ డిప్యూటి సిఎం భట్టి ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 2లో..





## రక్షణ, అంతరిక్ష రంగాల్లో మహిళల దూకుడు

- అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** దేశంలో రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్–2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం

మిగతా 2లో..



## సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

- ఇద్దరికీ క్యాబినెట్ హోదాతో నియామకాలు
- కేబినేట్ మీటింగ్‌కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు

**హైదరాబాద్,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత

మిగతా 2లో..

## చరిత్ర సృష్టిద్దాం రండి

- పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు
- జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ



**గాంధీనగర్,అక్టోబర్31(వార్త వేదిక సూర్య):** చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే ఆరు గ్యారెంటీలు అమలు

(మొదటి పేజీ తరువాయి)

భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఆపదమొక్కులకు పోతున్నదని, అందుకే ఇన్ని రోజులు గుర్తుకురాని మైనార్టీల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, సినీ కార్మికుల దాకా అందరికీ ఏదో చేస్తామని మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు.రెండేళ్లలో ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని, ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారో చెప్పాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

'ఇక్కడ 4 లక్షల మంది కాంగ్రెస్‌కు బుద్ధి చెబితే 4 కోట్ల మంది ప్రజలకు మేలు జరుగుతుంది' అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ చిత్తు చిత్తుగా ఓడిపోతేనే హామీలన్నీ అమలవుతాయని చెప్పారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే, 'నేనేం చేయకపోయినా వీళ్లు మళ్లీ నాకే ఓటేస్తారని రేవంత్ రెడ్డి అనుకుంటారు' అని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలు అమాయకులని, పైసలు ఇస్తే ఓట్లేస్తారని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని అన్నారు.

కాంగ్రెస్ వాళ్లు వచ్చి పైసలు ఇస్తే తీసుకోమని, కానీ ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'రూ. 5 వేలు ఇస్తే తీసుకొని.. మరి మిగితా బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించాలి' అని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని, కేసీఆర్ మళ్లీ




ముఖ్యమంత్రిగా రావాలంటే, జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభం కావాలని కేటీఆర్ కోరారు.

కేటీఆర్ షేక్‌పేటలో రోడ్ షోలో పాల్గొని, జూబ్లీహిల్స్‌లో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'జూబ్లీహిల్స్ మళ్లీ కొడుతున్నాం', 'ఇక్కడ గెలుపు పక్కా.. కానీ మెజార్టీ ఎంతో తేలాల్సి ఉంది' అని విశ్వాసం వ్యక్తం చేశారు

కేటీఆర్ మాట్లాడుతూ... రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరికీ మేలు జరగలేదని, అరచేతిలో స్వర్గం చూపిస్తూ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలైన వృద్ధులకు రూ. 4 వేల పెన్షన్, యువతులకు రూ. 2500, ఆడబిడ్డలకు స్కూటీ వంటివి అమలు కాలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఉచితంగా ఇచ్చిన 20 వేల లీటర్ల ఫ్రీ వాటర్ కూడా ఇవ్వలేని సత్తా ఈ ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. పేదలకు పథకాలు ఇచ్చే తెలివి లేదని, కేసీఆర్ పథకాలు కంటిన్యూ చేసే తెలివి కూడా లేదని ఎద్దేవా చేశారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ వంటివి కూడా ఇప్పుడు ప్రజలకు అందట్లేదని అన్నారు. రెండేళ్లలో ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని, ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారో అర్థం కావడం లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

గత 2023 ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, జూబ్లీహిల్స్‌లో కూడా మాగంటి గోపినాథ్‌ను గెలిపించారని గుర్తుచేసి, ప్రస్తుతం దురదృష్టవశాత్తూ కన్నుమూసిన గోపీనాథ్ గారి సతీమణి మాగంటి సునీతను ఆశీర్వదించాలని కోరారు.

## ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే..

ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటినీ వేర్వేరుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు.

తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది.

# ఎకరా పంట నష్టానికి 10వేలు చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుంద న్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విష యంలో అలసత్వం ప్రదర్శించ వద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందిం చాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీ లించారు.



అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు ప్రకటిం చారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టంఅంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని




శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

## ఏడాదిపాటు పటేల్ జయంతి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. పటేల్ చొరవతోనే తెలంగాణలో మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి తెలిపారు.నిజాం నిరంకుశత్వంపై ఉక్కు పాదం మోపిన ఘనుడు పటేల్ అని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి తెలంగాణ గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరవేశారన్నారు. ఈ ఏడాది అంతా పటేల్ 150 జయంతి ఉత్సవాలను తెలంగాణలో ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని కోరారు.

ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు పటేల్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సర్దార్ స్ఫూర్తితో ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారని.. వికసిత భారత్ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఉక్కు సంకల్పంతో నిజాం మెడలు వంచిన ఘనుడు పటేల్ అని రాజ్యసభ సభ్యు లక్ష్మణ్ అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేసిన ఉక్కు నేత పటేల్ అని కొనియాడారు. సర్దార్‌ను గౌరవించడానికి కూడా కొన్ని పార్టీలు ఇష్టపడటం లేదని విమర్శించారు.

యువతకు స్ఫూర్తిగా అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మోడీది అని చెప్పుకొచ్చారు. దేశానికి పటేల్ స్ఫూర్తిగా కావాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు. పటేల్ చరిత్రను కనుమరుగు చేశారని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. దేశ సమగ్రత కోసం పాటు పడిన వ్యక్తి పటేల్ అని అన్నారు. ఇవాళ స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే పటేల్ త్యాగఫలితమే అని తెలిపారు. నగరంలో అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

# వాళ్లను స్తంభానికి కట్టేసి అడగండి

(మొదటి పేజీ తరువాయి)

మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చినందుకు ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. అయిదేళ్లు ఆడ బిడ్డలను మంత్రివర్గంలోకి తీసుకోలేదు. మేము సీతక్క, సురేఖ అక్కలను ఉన్న కేటీఆర్ ఏనాడైనా ఇక్కడకు వచ్చారా? నాడు బెంజ్ కార్లలో తిరిగి ఇప్పుడు రబ్బర్ చెప్పులతో ఆటోల్లో తిరుగుతున్నారు. ఇక్కడకు వస్తే పదేళ్లపాటుఏం చేశావని స్తంభానికి కట్టేసి అడగండి. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో శ్రీగణేష్‌ని గెలిపిస్తే 4 వేల కోట్ల అభివృద్ధి పనులు చెస్తున్నాడు. గతంలో మూడు సార్లు



మంత్రులను చేశాం. వాళ్లు సొంత ఆడ బిడ్డను బయటకు వెళ్లగొట్టారు. వాళ్లు దుర్మార్గులని వాళ్ల ఆడ బిడ్డే చెబుతోంది. మీరు ఏం చేశారని ఒకడు అడుగుతుండు.

70 వేల ఉద్యోగాలు ఇచ్చింది రేవంత్ రెడ్డి కాదా? సన్న బియ్యం ఇస్తోంది రేవంత్ రెడ్డి కాదా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మీ సమస్యల పరిష్కారానికి ఒక సిపాయి మీకు కావాలా? వద్దా? సానుభూతి అంటున్నారు. ఆ మాట మాట్లాడేవారు. పీజేఆర్ ను గుర్తుకు తెచ్చుకోవాలి. నాడు పీజేఆర్ గుండెపోటుతో చనిపోతే ప్రతిపక్ష నేత చంద్రబాబు, బీజేపీ నాయకులు పోటీ పెట్టమంటే పోటీ పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, పదేళ్లు మంత్రిగా గెలిచిన వ్యక్తి ఏనాడైనా అసెంబ్లీలో మాట్లాడాడా? నగరంలో నాకో సిపాయి కావాలి. మీ అభివృద్ధికి మీకో సిపాయి కావాలి. నవీన్ కి ఒక్క అవకాశం ఇవ్వండి. అజారుద్దీన్ ని గెలిపిస్తే మంత్రిని చేస్తా అని చెప్పా. గెలిపించకపోయినా మంత్రిని చేశా.

మీరు ఒక్కరికి ఓటు వేస్తే ఇద్దరు మీకోసం పని చేస్తారు. ఎన్టీఆర్ అభిమాని కాని తెలుగు వారు ఎవరైనా ఉంటారా? అన్న గారి విగ్రహాన్ని మైత్రీవనంలో పెడతాం. విగ్రహాన్ని నేనే ఆవిష్కరిస్తా. ఈ తెలుగు సినిమా ను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లిన సినీ కార్మికులు ఇక్కడ ఉన్నారు. ఇక్కడ 400 బూత్ ల్లో మీరే రేవంత్ రెడ్డి, నవీన్ యాదవ్ లై పని చేసి గెలిపించాలి.

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజారుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

## సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారునిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## చరిత్ర సృష్టిద్దాం రండి

(మొదటి పేజీ తరువాయి)

వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శ నికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్ర వాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్ర వాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

### రక్షణ, అంతరిక్ష రంగాల్లో

## మహిళల దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు. దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతేడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని చెప్పుకొచ్చారు. అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ వైదిక గుర్తింపు, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

## బీజేపీ-బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం

(మొదటి పేజీ తరువాయి)

మాటిస్తే తప్పేది లేదు. మడమ తిప్పేది లేదు. మీరు ఒక్క ఓటు వేస్తే నవీన్ యాదవ్ ఎమ్మెల్యే అవుతారు. ఇప్పటికే అజారుద్దీన్ మంత్రి అయ్యారు. వాళ్ళిద్దరు అభివృద్ధి చేస్తారు. ఇక్కడ నవీన్ యాదవ్ ని గెలిపిస్తే అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా. ఇక్కడ వర్షం, వరదలు వస్తే ముఖ్యమంత్రి హోదాలో నేను వచ్చి సమస్యలు పరిష్కరించా. పదేళ్లు మంత్రిగా ఉన్న వ్యక్తి ఏనాడైనా ఇక్కడకు వచ్చాడా గంజాయి, డ్రగ్స్‌పై పోరాడుతుంటే అడ్డుకుంటున్నారు. మైత్రీవనంలో అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. నవీన్ యాదవ్‌ని భారీ మెజారిటీతో గెలిపించండి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సమైక్య భారతానికి పునాది వేసిన సర్దార్ పటేల్

**- నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని హైదర్గూడా పిల్లర్ నెంబర్ 143 పటేల్ చౌరస్తాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "భారతదేశ సమైక్యతకు చోదకశక్తిగా సర్దార్ పటేల్ గారు నిలిచారు. ఆయన జాతీయ సమగ్రత, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల చూపిన అచంచలమైన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. ఐక్యమైన, బలమైన,స్వావలంబన భారతదేశం ఆయన దార్శనికత. దానిని నిలబెట్టడం మన అందరి బాధ్యత" అని అన్నారు.తద్వారా సంస్థానాలన్నీ దేశంలో విలీనం చేసి దేశ సమైక్యతకు నాంది పలికిన ఉక్కు మనిషిగా ఆయన సేవలను గుర్తుచేశారు.
కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లా రెడ్డి, కొంరయ్య, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు పాండు, జగన్, విజయ్, బాబురావు, వాసు వెంకటరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పాఠశాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది

**సాంస్కృతిక కమిటీ చైర్మన్ ఎస్.కే.అల్లావలి**

**మైలర్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో శ్రీరాం నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతా పక్వాడా ముగింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సాంస్కృతిక కమిటీ చైర్మన్ ఎస్.కే. అల్లా



వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గూంగే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించి, తల్లిదండ్రులు మరియు విద్యార్థులను చురుకుగా పాల్గొనేలా చేశారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగులు, నోట్బుక్స్, పెన్సిళ్లు, కలర్ పెన్సిళ్లు బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్.కే. అల్లావలి మాట్లాడుతూ..
"స్వచ్ఛత అనేది సమాజ అభివృద్ధికి అద్దం. విద్యార్థులు చిన్న వయసులోనే పరిశుభ్రత అలవాటు చేసుకోవాలి. స్వచ్ఛమైన పర్యావరణం ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణానికి దారితీస్తుంది" అన్నారు.కార్యక్రమంలో గూంగే సంస్థ తరఫున దుర్గా, అసూమెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, టీచర్లు లతా, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతదే గెలుపు..

**హోటల్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్**

**ఎల్ బి నగర్, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మను గెలిపించి అభివృద్ధికి తోడ్పడుదామని హోటల్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ కోరారు. చిరు వ్యాపారులను, హోటల్ కార్మిక సోదరులను వ్యక్తిగతంగా కలుసుతూ మాగంటి సునీతమ్మ గెలుపుకై అందరూ కలిసికట్టుగా సహకరించి కారు గుర్తుకే ఓటేయాలని పిలుపునిచ్చారు. సునీతమ్మ విజయం అంటే చిరు వ్యాపారుల అభివృద్ధి కార్మికుల సంక్షేమానికి బాటన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం నాడు ఆర్.బి.ఎస్.కే (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) టీం రామన్నపేట ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిజ, ఫార్మసిస్ట్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు అవుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాసరావు , అన్నారం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొర్రూర్, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు ఓమా బిక్షపతి అన్నారు.ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని ఏఐటీయూసీ తొర్రూర్ మండల సమితి ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ఉన్న కార్మిక జెండాను ఏఐటీయూసీ సీనియర్ నేత ఓమా బిక్షపతి ఎగురవేశారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టికాలు, పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం




సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా "వయోజన ఓటింగ్" హక్కుతో ఒక "రాజ్యాంగ సభ"ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు.
ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా "శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026" పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల ప్రభాకర్,సహాయ కార్యదర్శి ఘనపురం లక్ష్మణ్,పేరబోయిన కిరణ్ కుమార్, ముద్రబోయిన వెంకన్న, సూరబోయిన వీరన్న, బొల్లు వెంకన్న, మంగళపల్లి చంద్రయ్య, అనిల్, కత్తుల కుమార్, బొల్లు శీను, యాకయ్య, కుమారస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం

**భువనగిరి: అక్టోబర్ 31 (వార్తా వేదిక సూర్య):**
1920 అక్టోబర్ 31న ముంబాయిలో ఆవిర్భావించిన భారతదేశ మొట్టమొదటి కార్మిక సంఘ%శీ% ఏఐటీయూసీ అని, నాటి నుండి నేటి వరకు నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ దేశంలో అనేక చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ అన్నారు.
శుక్రవారం రోజున ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి జిల్లా కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ జిల్లా హాస్పిటల్, సివిల్ సప్లై హమాలి యూనియన్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్, కొత్త బస్టాండ్ వద్ద భువనగిరి టూ ఉప్పల్ మరియు మోత్కూర్ రూట్ టాటా ఏసీ యూనియన్, ఘట్కేసర్, యాదగిరిగుట్ట మరియు భువనగిరి లోకల్ ఆటో యూనియన్ ల అడ్డ వద్ద ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. బ్రిటిష్ కాలం నాడే అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక




చట్టాలను, కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా, నాలుగు కోడ్స్ గా కుదించిన కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహా లక్ష్మి పథకం ద్వారా ఉపాధి కోలిపోయిన ఆటో డ్రైవర్ల లను ఆదుకోవాలని, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రూ. 10 వేలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ప్రతి కార్మికునికి 26 వేల రూపాయలు ఇవ్వాలని, అందరికీ ఈఎస్ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు తమ హక్కులకై మరియు కనీస వేతనాలు సాధించుకోవడం కోసం అన్ని రంగాల కార్మికులు, ఐకమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, వల్దస్ నరసింహ, ముంతాజ్ బేగం, గుర్రాల శ్రీను, కొత్త కృష్ణ, మరిపల్లి సాయి, బాగుల వసంత, బోయిని బిక్షపతి, భూపాల్ రెడ్డి, గణేష్, పాండు, మైసయ్య, జహంగీర్, విజయలక్ష్మి, నిర్మల, స్వామి, సంధ్య, లక్ష్మి, జగన్, సత్యనారాయణ, అండాలు, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఐకేపీ & ఫ్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు

**కోరుట్ల అక్టోబర్ 31 ( వార్తా వేదిక సూర్య):**
కథలాపూర్ మండలంలోని సిరికొండ కథలాపూర్ పోసానిపెట్ గంబీర్ పూర్ తాండ్రియాల్ ఇప్పపెల్లి పోతారం కలికోట అంబారిపేట్ తుర్తి బొమ్మేన గల ఐకెపి మరియు ఫ్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున ఏఎంసి చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ కలసి ప్రారంభించడం జరిగింది,
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్లలో పోసిన వరి ధాన్యం తడవకుండా ఉండేలా రైతులకు పత్రలు అందుబాటులో ఉంచవలసిందిగా ఆయా సెంటర్ల సిబ్బందికి తెలిపారు, అదే విధంగా రైతులు కూడా ఎప్పటికప్పుడు తమ ధాన్యపు కుప్పలను పరిశీలించుతూ అప్రమత్తంగా ఉండాలని సెంటర్లో పోసిన ప్రతి ఆఖరిగింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని దళారుల వద్దకు వెళ్లి ఆరు నెలలు చెమటోర్చి కష్టపడి పండించిన పంటను తక్కువ రేటుకు అమ్ముకోవద్దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు,
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ హఫీజ్ పిడుగు జలపతి రెడ్డి జవ్వాజి చౌదరి ఆకుల శంకర్, జగన్ రావు, వాకిటి రాజారెడ్డి మండలోజి నరేష్ చారి రమేష్ నాయక్,ఏపీఎం రాజయ్య ప్యాక్స్ సిఈఓలు అరుణ్ విజయకుమార్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ సీనియర్



నాయకులు వెలిచాల సత్యనారాయణ జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్ రెడ్డి ప్రధానకార్యదర్శి జవ్వాజి రవి కథలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ ఊరుమాళ్ల కృష్ణమాచారి లింగారావు,రిక్కల తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ లు పోతు సింధూజ శేఖర్ ధర్మపురి జలంధర్ మాజీ ఉప సర్పంచ్ మార్గం రాజేశం రంజిత్ రాము మట్ట గజపు నర్సయ్య చీరవేణి రెడ్డి సిరికొండ రాములు సతీషగౌడ్ సతీష్ చీరవేణి రమేష్ గంగారెడ్డి లచ్చుమ్ శేఖర్ సాయికృష్ణ అంజాగౌడ్ అంజయ్యయాదవ్ రమేష్ తుక్కాన్నయాదవ్ రాజేష్ నాయక్,గాధం గంగాధర్ తదితర గ్రామస్తులు, రైతులు, అధికారులు, పాల్గొన్నారు.

## స్ట్రీట్ వేండర్స్ ఆత్మనిర్భర్ నిధి పథకంపై అవగాహన

**- డీసీ సురేందర్ రెడ్డి, డి.పి.ఓ స్వాతి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో టౌన్ లెవల్ బ్యాంక్ సమావేశం**

**మైలర్ దేవ్ పల్లి అక్టోబర్ 31 ( వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం టౌన్ లెవల్ బ్యాంక్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశాన్ని డీసీ సురేందర్ రెడ్డి మరియు డి.పి.ఓ స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి స్ట్రీట్ వేండర్స్ ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వానిధి) పథకం పై అవగాహన కల్పించారు. స్ట్రీట్ వేండర్ కార్డు, రుణాల మంజూరు విధానం, మొదటి, రెండో, మూడో విడత రుణాల ప్రగతి గురించి వివరించారు.డీసీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రధాన మంత్రి స్ట్రీట్ వేండర్స్ ఆత్మనిర్భర్ నిధి పథకం ద్వారా వీధి వ్యాపారులు ఆర్థికంగా బలపడేందుకు మంచి అవకాశం లభిస్తోంది. బ్యాంకులు రుణ మంజూరులో వేగం పెంచి ప్రతి అర్హుడికి ఈ పథకం ప్రయోజనం అందేలా చూడాలి" అన్నారు. అదేవిధంగా డి.పి.ఓ స్వాతి మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా మహిళా వ్యాపారులు, చిన్న వ్యాపారులు ఈ పథకం



ద్వారా స్వయం ఆధారంగా ఎదగగలరు" అని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ, "స్ట్రీట్ వేండర్స్ పథకం ద్వారా చిన్న వ్యాపారులకు తక్కువ వడ్డీతో రుణాలు అందించడం జరుగుతోంది. రుణాలు సమయానికి చెల్లించేవారికి రెండో, మూడో విడతల్లో మరింత ఆర్థిక సాయం లభిస్తుంది. ప్రతి అర్హుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, స్వయంసహాయక సమూహ సభ్యులు, స్ట్రీట్ వేండర్లు మరియు ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైన బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటాం

**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన బీసీ కులాల చట్టసభలలో రిజర్వేషన్ల సాధనకై ధర్మదీక్ష కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.బీసీలకు చట్టసభల్లో 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసి కేంద్రానికి పంపినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ బిల్లును అడ్డుకుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లభిస్తే, విద్య, ఉపాధి, రాజకీరంగాల్లో బీసీ బిడ్డలకు పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తాయి. బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీలు ఏకమై ముందుకు రావాలి" అన్నారు.అలాగే ఆయన, బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీకి పేరు రాకుండా చూడాలనే ఉద్దేశంతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోందని ఆరోపించారు. విద్యావంతులు, విద్యార్థులు, మేధావి వర్గం బీసీ సమాజాన్ని



మేల్కొల్పే బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీసీ బిల్లు కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టినా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదు. బీసీలు అంటే వెనుకబడ్డ వారు కాదు వెనుకకు నెట్టివేయబడినవారు" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకాటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య , రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు ,ఆర్ కృష్ణయ్య ,జాజుల శ్రీనివాస్ గౌడ్, కోదండరామ్ ,విశారదన్ , జస్టిస్ ఈశ్వరయ్య ,రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు, డాక్టర్ నిజ్జన రమేష్ డాక్టర్ వట్టికూటి రామారావు ,సాంబశివ, డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ ,లింగస్వామి కురుమ,రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, కోరే కుమార్, స్వామి,అరుణ్,సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ప్రాణం తీసిన విద్యుత్ దీపం

- విద్యుత్ షాక్‌తో నాంచారిపేట వాసి కరీం మృతి
- మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు
- కరీం మృతితో అనాధలైన కుటుంబం
- ఇందిరమ్మ ఇంట్లో పనులు నిర్వహిస్తుండగా ఘటన
- సొంత ఇంటి కల నెరవేరకుండానే కన్నుమూసిన కరీం
- ఐలన్న చేతుల మీదుగా యాట, వస్త్రాలు అందుకోకుండానే కన్నుమూసిన
- కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలి



**యాదాద్రి భువనగిరి /మోటకొండూరు/వార్త వేదిక సూర్య (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుర్రాల నాగరాజు) :**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన మోటకొండూరు మండలంలోని నాంచారిపేటలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారంయాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని నాంచారిపేట లో మహమ్మద్ కరీం(50 )అనే వ్యక్తి తన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో బాగంగా విద్యుత్ బల్బు రాకపోవడంతో దానీ కోసం వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది .వెంటనే గమనించిన తన కూతురు పక్కకు కరీం నీ నెట్టివేయగా గమనించిన స్థానికులు అంబులెన్సు కి సమాచారం అందించారు. అంబులెన్స్ రావడం ఆలస్యం అవుతుంధని అప్రమత్తం అయిన స్థానికులు ప్రయివేట్ వాహనంలో భువనగిరి కి తరలిస్తుండగా మధ్యలో అంబులెన్స్ ఎదురుగా వచ్చి కరీం నీ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు, అతని పరిశీలించిన వైద్యులు అప్పటికే అతడు మరణించారని నిర్ధారించారు.

**అనాధలైన కుటుంబం**

మృతుడు కరీం వృత్తి రీత్యా ప్రయివేట్ బస్సు నడుపుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు .మృతునికి బార్య సబియా,(45)పాప సానియా (18),బాబు షాహిద్ (17) ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కునీ కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యులు జీవితం ఇప్పుడు రోడ్డున పడింది. వారి కుటుంబాన్ని ప్రభుత్వం, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించి పిల్లల భవిష్యత్తుకి చదువుల విషయంలో ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**అందరితో ఆప్యాయ పలకరింపు**

మృతుడు కరీం వృత్తిరీత్యా డ్రైవర్ కాబట్టి ఉదయం లేవగానే తన డ్యూటీకి వెళ్లే సమయంలో ముత్తిరెడ్డిగూడెం చౌరస్తా కి రావాల్సి ఉంటుంది అక్కడికి రాగానే అందరితో ఆప్యాయంగా పలకరించేవాడని, అందరి బాగోగులు అడిగి తెలుసుకునే వాడని అలాగే కరీం ముస్లిమ్ అయినప్పటికీ గ్రామంలో జరిగే హిందూ పండుగలో చురుగ్గా పాల్గొని చిన్నలతో పెద్దలతో కలిసిపోయే వాడని అలాంటి వ్యక్తి ఇలా అకస్మాత్తుగా మరణించడంతో స్థానికులు బాధపడుతూ కన్నీరు మున్నీరై ఆయన్ని గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో ఆయన జ్ఞాపకాలను షేర్ చేసుకుంటు నివాళు లర్పిస్తున్నారు.

**సొంత ఇంటి కల నెరవేరకుండానే కన్నుమూసిన కరీం**

మృతుడు కరీంకి ఇటీవలి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఆ పనులు గ్రామంలో జరుగుతున్నాయి. దాదాపు ఇంటి నిర్మాణ పనులు అన్ని పూర్తి అవ్వడానికి వచ్చాయి. కొన్ని రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశానికి వెళ్లాల్సి ఉందని స్థానికులు తెలిపారు.ఇలాంటి సమయంలో కరీం ఇలా ప్రమాదానికి గురై మరణించడంతో ఆయన సొంత ఇంటి కల చూడకుండానే మరణించారనీ బంధువులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే ఐలన్న చేతుల మీదుగా యాట, వస్త్రాలు అందుకోవాలని కరీం కోరిక**

ఆలేరు నియోజవర్గంలో గ్రామంలో ఎవరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తారో వారికి యాట, వస్త్రాలు అందించి గృహప్రవేశానికి తానే స్వయంగా వస్తానని ఆయన కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఇప్పటికే కొన్ని గ్రామాల్లో దాన్ని అందించారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. అయితే కరీం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా ఉంటూ ఐలన్న అంటే వ్యక్తిగతంగా అభిమానంతో ఉండేవాడు తమకు తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు కావడంతో చాలా సంతోషించాడు .త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తమ అభిమాన రాజకీయ నాయకుడైన ఐలన్న చేతుల మీదుగా యాట అందుకొని గృహప్రవేశానికి ఆహ్వానించి బట్టలు స్వీకరించాలని ఆయన కోరిక ఉండేదని దానికోసం అప్పులు తెచ్చి మరి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకున్నాడని గ్రామస్తులు, ఆయన మిత్రులు తెలిపారు.

దాదాపుగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం అంతా పూర్తి అయి కొద్ది రోజుల్లో గృహప్రవేశం చేసేది ఉండగా ఆయన అర్థాంతరంగా ఇలా ఆయన మరణించడంతో ఆయన కోరిక తీరకుండానే మరణించాడని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పలువురు గుర్తు చేసుకుంటూన్నారు.






## అడ్డగూడూర్ ప్రజాపక్షం విలేఖరికి పరామర్శ

### రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేత

**అడ్డగూడూర్, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల ప్రజాపక్షం దినపత్రిక విలేఖరి మారోజు మల్లయ్యచారిని శుక్రవారంనాడు లక్ష్మీ దేవికాలువ గ్రామంలో ప్రజాపక్షం జిల్లా స్టాపర్ దుడుక రామకృష్ణ, ప్రజా పక్షం విలేకరులు పరామర్శించారు.అడ్డగూడూర్ మండలం లక్ష్మీ దేవికాల్వ గ్రామానికి చెందిన మారోజు మల్లయ్య చారి అమ్మగారు మారోజు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి స్వగృహంలో వెంకటమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి చేయూతగా పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం గుండాల రిపోర్టర్ పులి నర్సయ్య, మోటకొండూర్ రిపోర్టర్ షేక్ ఉస్మాన్,ఆత్మకూరు రిపోర్టర్ లోడి భాస్కర్, కొలనుపాక కొండల్(కనకరాజ్) తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సింగిల్ విందో చైర్మన్

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయం మార్కెట్‌లో తడిసి ధాన్యాన్ని శుక్రవారం నాడు పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లుల యజమాన్యాలకు చరవాణితో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేయించినట్లు ఆయన తెలిపారు.



## సిడిపిఓ జోత్స్న సేవలు అభినందనీయం

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు అంగన్వాడి ప్రాజెక్ట్ పరిధిలో అన్ని అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహారాలను సిడిపిఓ లబ్ధిదారులకు అందే విధంగా నిరంతరం కృషి చేశారని మోత్కూరు తహాశీల్దార్ పి.జ్యోతి అన్నారు. శుక్రవారం నాడు సిడిపిఓ జోత్స్న పదవీరమణ సన్మానోత్సవం కార్యక్రమం స్థానిక వై.జే ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా అంగన్వాడి సూపర్వైజర్, ప్రాజెక్టు అధికారిగా నిబద్ధతగా జోత్స్న సమర్థవంతంగా పనిచేశారని అభినందించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి, నల్లగొండ డి డబ్ల్యు ఓలు నరసింహా రావు, కృష్ణవేణి, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి , అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి, షమీంబీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు, ఆయాలిలు సి. డి.పి ఓ జ్యోత్న ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## జాతీయ సమగ్రత ఏక్తా ర్యాలీ

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
జాతీయ సమగ్రత దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్‌జయంతి) పురస్కరించుకొని మోత్కూరు పోలీసులు శుక్రవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.హెచ్ ఓ.సి.వెంకటేశ్వర్లు, కళాశాల ప్రోగ్రాం ఇంచార్జ్ కడారు నర్శింహ్మా రెడ్డి, విద్యార్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సొంతింటి కళ..

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి జిల్లా మోత్కూరు పట్టణ కేంద్రంలోని ఒకటో వార్డు లో ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న ఇక్కిరి కృష్ణవేణి ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. కృష్ణవేణి తో కలిసి రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణికి ఆమె కుమారుడికి నూతన పట్ట వస్త్రాలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామేల్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4.50 లక్షల ఇందిరమ్మ ఇ ళ్లను మంజూరు చేసిందని , అందులో తుంగతుర్తి నియోజకవర్గానికి 3500 మంజూరు కాగా, మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 150 ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నారని తెలిపారు . గత ప్రభుత్వ హాయంలో పేదలకు ఇండ్లు మంజూరు చేయలేదని, పేదల పార్టీ అంటే కాంగ్రెస్ అని , నేడు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 5 లక్షలకు కొంత మేర డబ్బులు కలుపుకొని కృష్ణవేణి ఇల్లు మంచి కట్టుకున్నారని, తుంగతుర్తి నియోజకవర్గంలోనే తొలి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని తాను ప్రారంభించడం ఎంతో



అదృష్టంగా భావిస్తున్నానని, ఇది తనకు సంతోషం కలిగించే విషయమని పేర్కొన్నారు. గత పదేళ్లలో పేదలకు ఇవ్వని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 22 నెలలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రైతు భరోసా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కృష్ణవేణి తనకు వచ్చిన ఇందిరమ్మ ఇళ్లను సద్వినియోగం చేసుకుందని, అదేవిధంగా మిగిలినఇందిరమ్మ ఇండ్లను త్వర త్వగతిన పూర్తి చేయుటకు, అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, తహాశీల్దార్ పి.జ్యోతి, ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి,



పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మి నరసింహ రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, పేలపూడి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, అంతటి నర్సయ్య , లెంకల వేణు కారుపోతుల శ్రీనివాస్ , బందెల రవి, సుంకిశాల అనిల్ , పాలోజు శేఖర్ ఇక్కిరి బీరయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు చెల్లించే గ్యాస్, ఇంటి అద్దెలు, కూరగాయలు బిల్లులు వెంటనే చెల్లించాలి

**- ట్రాన్స్ఫర్, ప్రమోషన్లు ప్రక్రియను పూర్తి చేయాల**

**- ఐసిడిఎస్ చెన్నూరు ప్రాజెక్టు అధికారి సిడిపివోకి వినతిపత్రం అందించిన దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి**

**చెన్నూర్, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
మంచిర్యాల జిల్లా చెన్నూరులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రోజున చెన్నూరు ప్రాజెక్టు అధికారి సిడిపిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ పేరుతో ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతుంది.



ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. అంగన్వాడి ఉద్యోగులకి కనీస వేతనం 26వేలు చెల్లించాలి, రిటర్మెంట్ అయినా ఉద్యోగులకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి, పెండింగ్లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు తక్షణమే చెల్లించాలి, ట్రాన్ఫర్లు, ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి. ఖాళీగా పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఈ కార్యక్రమంలో కావేరి రవి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు, బోడేంకి చందు వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి, అంగన్వాడీ ప్రాజెక్టు సీఐటీయు నాయకులు సుగుణ రజియా ప్రవీణ, శారదా, అమృత రాజేశ్వరి, మానస, పుష్ప తదితర అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
భారత మాజీ ప్రధాని (దివంగత) ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఇందిరాగాంధీ నిరంతర కృషి చేశారని అన్నారు. 1966 నుంచి 1980 వరుసగా మూడుసార్లు ఆ తదుపరి మరోసారి భారత ప్రధాన మంత్రిగా చేశారన్నారు. ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా పని చేసిన తన హాయంలో దేశవ్యాప్తంగా నిరుపేదలం దరికీ ఇందిరమ్మ పేరుతో ఇండ్లను మంజూరు చేసిందన్నారు. దేశంలో పేదల కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి , డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా



మాజీ కార్యదర్శి మందుల సురేష్, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు ముద్దం జయశ్రీ, లంకల వేణు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మగాని ఉప్పలయ్య , పాలోజు శేఖర్, పల్లపు సమ్మయ్య, అంతటి నర్సయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## అంగరంగ వైభవంగా కాసంవారి పెండ్లిపిలుపు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదాద్రి జిల్లా ఆర్యవైశ్య సంఘము కార్యదర్శి కాసం నాగేష్.**

**గుండాల, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** విహహ వేడుక అందంగా అలంకరించిన మండపం పూలతో నిండిన వేదిక ఆకర్షనంగా నిలిచింది. హైదరాబాద్ మియపూర్ విశ్వనాథ గార్డెన్ లో కాసం రేణుక శ్రీనివాస్ కుమారుదు కృప,మౌనిక వివాహ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా పాల్గొన్న యాదాద్రి జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కాసం నగేష్ నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముత్యాల పందిరిలో సూర్య చంద్రుల సాక్షిగా వేదమంత్రాలు చదవగా మూడు మూళ్ళ బంధంతో వెయ్యి జన్మల బందంగా వివాహ కల్యాణ వేదిక విశ్వనాద గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది విహవా వేడుకలకి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కుటుంబ సభ్యులు యాదాద్రి రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసం యాదయ్య,కాసం లక్ష్మీనారాయణ, కాసం సత్తయ్య, కాసం సందీప్, సత్తయ్య, రఘు, నాగయ్య, సువర్ణ,స్వరూప, లక్ష్మీకాంత్, సంతోష్, కౌసల్య, రాఘవేంద్ర, తదితరులు హాజరై కాసం వారి ఫ్యామిలీని తదితరులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొని ఆశీర్వదించారు...

## ఒక్కరోజు వానకే మూడు రోజులు ఇబ్బందులు

**గుండాల, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** గుండాల మండలం మెంతా తుఫాన్ వల్ల ఒకరోజు కురిసిన భారీ వర్షానికి గుండాల నూనె గూడెం మధ్య వాగు పై ఉన్న బ్రిడ్జి కొద్దిపాటి వర్షానికి బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహిస్తుంటది . మొన్న కురిసిన భారీ



వర్షానికి నేటి వరకు బ్రిడ్జి పైనుండి నీరు ప్రవహించడం జరిగింది. నూనె గూడెం గుండాల వాసులు ప్రయాణికులు మూడు రోజులు ఇబ్బందులకు గురి అయ్యారు. వాగు గుండ 100% నీరు వస్తే బ్రిడ్జికి ఉన్న వాటర్ పైపులు ద్వారా 30 శాతం నీరు వెళుతూ ఉంటాయి. మిగతా నీరు 70% శాతం స్టోరేజిగా ఏర్పడి ఇరువైపులా ఉన్న పొలాలపై వెళ్లడం జరుగుతుంది. అందువలన రైతులకు నష్టం వాటిల్లుతుంది. ఇది ఇరిగేషన్ లోపమా ఇంజనీర్ల లోపమా కాంట్రాక్టర్ లోపమా రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి పరిష్కారం ఒక్కటే. ఇరు గ్రామాల ప్రజలు తక్షణమే ఉన్న బ్రిడ్జిని తొలగించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తే తప్ప పరిష్కారం ఉండదని రైతులు నూనె గూడెం గుండాల గ్రామాల ప్రజలు అంటున్నారు. ఈ రోడ్డు మార్గం నుండి దేవరపుల జనగామ వెళ్లే ప్రయాణికులు ఈ రోడ్డు మార్గం ద్వారా వెళుతుంటారు. దీనిని ఎమ్మెల్యే ఎంపీ జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజలు వాగు పై నుండి వెళ్లాలంటే అరిచేతుల ప్రాణం పెట్టుకుని వెళ్లాల్సి వస్తుంది.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**కోరుట్ల, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, భారత తొలి ఉప ప్రధాని 565 సంస్థానాలను భారత దేశంలో ఏకం చేసిన ఉక్కు మనిషి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాంనగర్ ఏరియాలోని సర్దార్ పటేల్ గారి



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్ ఉపాధ్యక్షులు చెట్పల్లి ఓం ప్రకాష్ ఉరుమాండ్ల బ్రమ్మం మ్యాకల గణేష్ రాదారపు సత్యనారాయణ సీనియర్ నాయకులు పీసరి అనిల్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సడిగే మహేష్ బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయి చందు బీజేవైఎం ప్రధాన కార్యదర్శిలు గోనెల రాజశేఖర్ మరిపెల్లి నవీన్ తైదల ప్రశాంత్ పత్తిరి వినోద్ నగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అజారుద్దీన్‌కు మంత్రి వర్గంలోకి అవకాశం కల్పించడం పట్ల హర్షం

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఎంపీ, (మాజీ క్రికెటర్) మహ్మద్ అజారుద్దీన్‌ను రాష్ట్ర మంత్రివర్గంలోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం పట్ల మోత్కూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ సమీర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గత దశాబ్దన్నార కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ లో చురుకుగా పనిచేస్తున్న అజారుద్దీన్ సేవలను గుర్తించి మంత్రివర్గంలోకి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి వర్గానికి, ఎమ్మెల్యేలకు సమీర్ కృతజ్ఞతలు తెలిపారు.



# మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి వరి 50 వేలు, పత్తి 40 వేలు రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి

**- సిపిఎం డిమాండ్**

**మోత్కూరు,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** మొంతా తుపాను వల్ల నష్టపోయిన రైతులకు వరి దాన్యానికి ఎకరానికి 50, వేలు, పత్తికి 40 వేలు నష్ట పరిహారం చెల్లించాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మోత్కూరు మండలం పాల డుగు గ్రామంలో ఈ తుపాను వల్ల నష్టపోయిన వరి పొలాలను రైతులతో కలసి సిపిఎం పార్టీ గ్రామ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొంతా తుపాను మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, అరుగాలం కష్టపడి పండించిన వరి, పత్తి పంటలు నీటమునిగి రైతులకు తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. నష్టపోయిన రైతుల వరి,పత్తి పంటలను వ్యవసాయ, రెవిన్యూ శాఖల అధికారులు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆకాల వర్షాల వల్ల తడసిన, వరి పత్తి పంటలకు నిబంధనలు సవరించి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో నిర్వహించే ఈ పంటలకు ప్రభుత్వ మద్దతు ధరలకే కొనుగోలు చేయాలని వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,శాఖ గ్రామ సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, నాయకులు వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, రైతులు కొంపల్లి నర్సయ్య, కొంపల్లి బిక్షమయ్య, కొంపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## భాజపా ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** సర్దార్ వల్లభాయి పటేల్ 150 జన్మదిన వేడుకలు సందర్భంగా మోత్కూరు పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద శుక్రవారం నాడు భాజపా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాజీ రైల్వే బోర్డు సభ్యులు, భాజపా జిల్లా సీనియర్ నాయకులు కొణతం నాగార్జున రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి భాగ్యనగర ప్రజలకు విముక్తి కల్పించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్దార్ వల్లభాయ్ పటేల్ లేనని అన్నారు.




భారతదేశ సమగ్రత కోసం పాటు పడిన మహనీయులు.. సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన దార్శనికుడు సర్దార్ వల్ల భాయ్ పటేల్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి, జిల్లా నాయకులు గౌర్ శ్రీనివాస్ గుప్తా, మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మరాఠీ విజయలక్ష్మి , కందుకూరి ప్రకాష్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్ స్థానిక నాయకులు ముత్తినేని తిరుమలేష్ , వనం రేణుకా టంగుటూరి వెంకన్న, లక్ష్మీ నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.







## పటేల్ చూపిన దేశ ఐక్యత మార్గం స్ఫూర్తిదాయకం

- యాదగిరిగుట్ట సిఐ శంకర్ గౌడ్
- మోటకొండూరు పోలీస్ స్టేషన్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి
- పోలీసు సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన సిఐ శంకర్ గౌడ్
- అనంతరం విద్యార్థులతో కలిసి జాతీయ సమైక్య ర్యాలీ

**మోటకొండూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** దేశ స్వాతంత్ర సమరయోధుల సేవలు, త్యాగాలు మరువలేనివని యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పోలీస్ స్టేషన్లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమం ఏఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిఐ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థుల తో కలిసి జాతీయ సమైక్యత ర్యాలీ నిర్వహిస్తూ మోటకొండూరు ప్రధాన రహదారి మారుమోగేలా నినాదాలు చేస్తూ జాతీయ సమైక్యతను చాటిచెప్పారు . ఈ సందర్భంగా సిఐ శంకర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన దేశ ఐక్యత మార్గం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. యువతలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తి పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ ఎప్పుడు సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురామిరెడ్డి, పోలీసు సిబ్బంది రవికుమార్, వెంకటేష్, మౌనేష్, పీఈటి నాతి మల్లేష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం..

**నేలవాలిన వరి పంటలను, తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**కోరుట్ల, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** మెంథా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని నేలకొరిగిన వరి పంటను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. బీమారం మండలంలోని దేశాయిపేట గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, కోరుట్ల మండలం మోహన్ రావుపేట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తుఫాను ప్రభావంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూమొలకలు వచ్చిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని భరోసాకల్పించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం తడవకుండా టార్ఫాలిన్లతో కప్పాలని, తడిసిన ధ్యాన్యాన్ని ఆరబెట్టాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఏఐటీయూసీ ద్వారానే కార్మికుల హక్కుల సమస్యల పరిష్కారం

**సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు వెంకట్**

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో అన్ని వర్గాల కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేది ఏఐటియుసి దే సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు వెంకట్, ఏఐటియూసి మండల కార్యదర్శి జంగ నర్సయ్య లు అన్నారు. శుక్రవారం నాడు ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏఐటీయూసీ జెండాను ఆ సంఘం మండల కార్యదర్శి జంగ నర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఐటియుసి ఆవిర్భావం ఏర్పడి నాటినుండి కార్మిక, కర్షక హక్కులకై నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉంటానే సమస్యలను పరిష్కారమౌతాయని, అందుకు ఏఐటియుసి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై యూనియన్ అధ్యక్షుడు పురుగుల రవి, సిపిఐ పట్టణ శాఖ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, నాయకులు గొలుసుల యాదగిరి, పంగ వెంకన్న ,యాదగిరి, పురుగుల జీడయ్య, పరశురాములు , రమేష్, గొడుగు శ్రీను, తాడూరు లక్ష్మీ నర్సయ్య, మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు


**భువనగిరి టౌన్, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభమైన విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా భువనగిరిలోని భాగయత్ పాఠశాలలో "విజిలెన్స్ అండ్ షేర్డ్ రెస్పాన్స్‌బిలిటీ" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సి జి ఎస్ టి అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కోసంగి శ్రీనివాస్ ఐ ఆర్ ఎస్ ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సి జి ఎస్ టి రేంజ్ అధికారి జయప్రకాశ్, ఉప్పల్ డివిజన్ సూపరింటెండెంట్లు తాతికొండ శ్రీనివాస్ రావు , కె. శ్రీధర్ గారు, భువనగిరి సి జి ఎస్ టి ఇన్స్‌పెక్టర్ భినయ్ , టిటిపిఏ మాజి సంయుక్త కార్యదర్శి, స్థానిక ఆడిటర్ గార్లపాటి నాగరాజు, భాగయత్ స్కూల్ హెడ్‌మాస్టర్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## పెండింగ్నిధులను విడుదల చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు..

నల్లగొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): 2022 నుండి పెండింగులో ఉన్న అంబేద్కర్ ఓవర్సీస్‌కు 303 కోట్లు రిలీజ్ చేసినందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాష్ట్ర మాలమహానాడు తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేపూరి అనిల్ పేర్కొన్నారు. శుక్రవారం నల్గొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నిధులు విడుదల కావటం వలన విదేశీ విద్యకై పొరుగు దేశాలకు వెళ్లిన బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎంతో



ఊరట కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు. 2024 లో వెళ్లిన పిల్లలకు సగం ఫీజ్ మాత్రమే చెల్లించడం జరిగిందని వెంటనే మొత్తం ఫీజ్ చెల్లించి బడుగు బలహీన పిల్లలకు పూర్తిగా న్యాయం చేయాలని కోరారు.

## క్యామ మల్లేశంను కలిసిన కురుమ సంఘం నాయకులు

గట్టుప్పల, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): నూతనంగా తెలంగాణ కురుమ సంఘానికి అధ్యక్షులు గా ఎన్నికైన క్యామా మల్లేష్ కురుమ ను గట్టుప్పల కురుమ సంగం అధ్యక్షులు కుండే సత్తయ్య ఆధ్వర్యంలో కురుమ సంగం నాయకులు వారిని ఘనంగా సన్మానించారు క్యామా మల్లేష్ మాట్లాడుతూ కురుమ సంగం



అభివృద్ధికి గొర్లకాపారుల అభివృధికి కురుమ పేద విద్యార్థులకు సంగం నిర్మాణనీకి తన వంతు సహాయం చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కురుమ సంగం నాయకులు కుండే వెంకటేష్, చిన్న సత్తయ్య, బాలయ్య, నర్సింహా, శ్రీశైలం,మందుల సత్యం, నర్సింహా, అశోక్, శ్రీశైలం, గణేష్,బండారు శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత 2కె రన్ పోటీ

నాంపల్లి, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): జాతీయ సమైక్యత దినోత్సవం భారత ఉక్కు వమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని నాంపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ 2కె రన్ కార్యక్రమాన్ని ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి అంబేద్కర్ చివరస్త నుండి చిట్టెంపాడు వరకు 2కె రన్ పోటీ నిర్వహించారు ఈ పోటీలో పోలీసు అధికారులు స్థానిక యువత విద్యార్థిని విద్యార్థులు ఇతర అధికారులు 80 మందితో కలిసి దేశ సమ్మె ప్రతిభవించేలా ఉత్సవంగా ఈ పరుగులో పాల్గొన్నారు ఈ సందర్భంగా నాంపల్లి ఎస్సై కె.లింగారెడ్డి, సర్దార్ వల్లభాయ్ పటేల్




చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించి 550 కి పైగా సంస్థానం భారతదేశంలో వినం చేయుటకు గృహ సంకల్పంతో ఎలాంటి ఒత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు అతని 150వ జయంతి సందర్భంగా మనమందరం ఆయన ఆశాలను గుర్తు చేసుకుంటూ దేశ సమగ్ర ఐక్యత దేశభక్తితో కలిసి ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లరని అన్నారు అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లికార్జున రావు, ప్రధానోపాధ్యాయులు అజయ్, కామనబోయిన కేశవులు, నాంపల్లి సంజీవ, నాంపల్లి సతీష్, బిరుదోజు యాదమ్మ, కోరే సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌కు నష్టపోయిన పంటలను పరిశీలించిన ఏవో శివ

నాంపల్లి, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో ముంథా తుఫాను ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలకు నాంపల్లి మండల వ్యాప్తంగా 925 ఎకరాల్లో వరి 1350 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిలినట్లు నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారి శివ తెలిపారు మండలంలోని



వడ్డేపల్లి, నాంపల్లి ,దామెర, మల్లపురాజు పల్లి, టి పి గౌరారం, గట్లమల్లేపల్లి ,గ్రామాలలో వర్షాలకు నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించి రైతుల నుంచి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు.

# నేత్ర దానం చేసిన ముచ్చర్ల లక్ష్మయ్య గౌడ్

నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): నల్గొండ పట్టణం మాధవనగర్ పాతబస్తి ప్రాంతానికి చెందిన, మీడియా ఫోటోగ్రాఫర్లు ముచ్చర్ల విజయ్, శ్రీనివాస్ తండ్రి ముచ్చర్ల లక్ష్మయ్య గౌడ్ (67) గురువారం మరణించగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు ఆధ్వర్యంలో, టెక్నీషియన్ బచ్చులకూర జాని చే రా. 9.00గం లకు, మరణానంతర నేత్రదానం చేయించిన వీరి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. శుక్రవారం వీరి పార్థివ దేహాన్ని నార్కట్పల్లిలోని కామినేని మెడికల్ కాలేజ్ కు అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ, కుటుంబమంతా తీవ్ర విషాదమైన సమయంలో ఉన్నప్పటికీ, వీరి కుటుంబ సభ్యులు నేత్రదానం, పార్థివ దేహ దానానికి ముందుకు రావటం ఎంతో అభినందించదగ్గ విషయమని, ఇది వీరి కుటుంబ సభ్యుల మానవత్వానికి మహా నిదర్శనం అని తెలిపారు. తమ ఆధ్వర్యంలో ఇది 224 వ నేత్రదానం అని, వీటి ద్వారా సేకరించిన 448 కార్నియా అను కంటిపొర ల ద్వారా ఎంతోమంది కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహోన్నతమైన అవకాశం మాకు కలిగినదని ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు. ఇప్పటివరకు ఐదు పార్థివ దేహాలను నల్గొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీ కు అందించగలిగామని అలానే కామినేని మెడికల్ కాలేజ్ కు ఇది మూడవ దేహదానము అవుతుందని వీటి ద్వారా ఎంతోమంది వైద్య విద్యార్థుల పరిశోధనలు మరింత ప్రగతి పథంలో కొనసాగుతాయని ఈ అవకాశాన్ని కల్పించిన వీరి కుటుంబ సభ్యులకు మా కృతజ్ఞతలు, ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నామని చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు. నేత్రదానం పార్థివ దేహదానంపై మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్లు కోట సరిత ను 96408




07775 లేదా చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ల వద్ద ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చునని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దామర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయకుమార్, డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీష తెలుపుతూ కీ.శే. ముచ్చర్ల లక్ష్మయ్య గౌడ్ మృతికి సంతాపాన్ని తెలిపారు.

# యువజన ఉద్యమాల సారథి డివైఎఫ్ఐ

**- డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్**

**నవంబర్ 1 నుంచి 7 వరకు డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలి.**

నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూ, దేశభక్తి కలిగిన సంఘంగా, దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా, యువజన ఉద్యమాల రథసారథిగా డివైఎఫ్ఐ ఉంది అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు.స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపధ్యక్షులు శ్రీకర్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మల్లం మహేష్ హాజరై మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్నాయని, దేశంలో యువ శక్తి నిర్వీర్యం అయిపోతుందని, ఇలాంటి సందర్భంలో యువతను సక్రమమైన మార్గంలో నడిపేందుకు డివైఎఫ్ఐ నడుంబించిందని ఆయన అన్నారు. సంఘం ఏర్పడిన తర్వాత ఈ దేశం కోసం సంఘం కోసం అనేక మంది డివైఎఫ్ఐ నాయకులు ప్రాణాలు అర్పించారని , వారి త్యాగాలతో డివైఎఫ్ఐ ఈరోజు దేశంలో అతిపెద్ద యువజన సంఘం గా ముందుకు పోతుందని ఆయన అన్నారు. ఈ దేశంలో యువజన సంఘాలను ముందు నడిపించే రథసారథిగా డివైఎఫ్ఐ ఉందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. డివైఎఫ్ఐ 1980లో పంజాబ్ లూథియన లో నవంబర్ ఒకటి, రెండు,మూడు తారీకుల్లో ఏర్పడిందని అందుకే నవంబర్ 1 నుండి 07తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ కార్యక్రమాల ఘనంగా నిర్వహించాలని అని పిలుపునిచ్చారు.

మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివం అన్ని దేశ సమగ్రత, ఐక్యత కోసం పని చేసిన సంఘం డివైఎఫ్ఐ అన్నారు.




దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన మరియు దేశంలో ఉన్న యువతకు సక్రమమైన మార్గంలో పెట్టడం కోసం డివైఎఫ్ఐ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఆవిర్భావ దినోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ పతని శ్రీను, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, పోకల శశిధర్, పాలది కార్తీక్, కడే యాదగిరి,రమేష్ ఏడుకొండలు,అమనగంటి గోపినాథ్, రామక్రిష్ణ, శివ, రాఘవేందర్, లింగస్వామి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్మెంట్స్ బకాయిలు విడుదలకై బిఆర్ఎస్వీ అధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ముట్టడి

**బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కట్టా శ్రీనివాస్, నాగార్జున**

నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కట్టా శ్రీనివాస్, నాగార్జున ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ..ఒక్క పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ల వద్ద బిఆర్ఎస్వీ కార్యకర్తలు విద్యార్థులు ధర్న కార్యక్రమం చెపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బకాయి ఉన్న 8వేల కోట్ల ఫీజు రియంబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రభుత్వం కమీషన్ల కోసం కాంట్రాక్టు వాళ్ళకు బిల్లులను విడుదల చేసింది కానీ 20లక్షల పైచిలుకు చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఫీజు రియంబర్స్ బిల్లులు విడుదల చేయడం లేదు, దీని వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నత చదువులు కోసం వెళ్ళడానికి కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తం అని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆస్తులను తాకట్టు పెట్టి సర్టిఫికేట్స్ తీసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది.




**చరిత్రలో మొదటిసారి కాలేజీ యజమాన్యాలు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయడం సిగ్గుచేటు**

ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థిని కదిలించి సచివాలయన్ని ముట్టడి చేస్తాం, ఫీజు రియంబర్మెంట్స్ విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి అబినయ్ , అంబటి ప్రణీత్, జెట్టి శివ ప్రసాద్,నోముల క్రాంతి, లక్ష్మణ్, బాలాజీ, టోని, భాస్కర్.. పెద్ద ఎత్తున బిఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# 2 కె రన్ ప్రారంభించి పాల్గొన్న జిల్లా ఎస్పీ

నల్లగొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): జాతీయ ఐక్యత దినోత్సవం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ పర్ యూనిటీ కార్యక్రమంలో బాగంగా 2 కె రన్ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు జరిగింది.

ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించి, పోలీస్ అధికారులు, సిబ్బంది,స్థానిక యువత, విద్యార్థిని విద్యార్థులు,ఇతర అధికారులు దాదాపు 500 మందితో కలిసి దేశ సమైక్యతను పత్రిబింబించేలా ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ..

భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, 550 కి పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయుటకు దృఢ సంకల్పంతో ఏలాంటి వత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అన్నారు. అతని 150 వ జయంతి సందర్భంగా మనందరం ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత దేశ భక్తితో కలిసి ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాజశేఖర్ రెడ్డి,మహా




లక్ష్మయ్య, జితేందర్ రెడ్డి, శ్రీను నాయక్,రఘువీర్ రెడ్డి ఆర్ఐలు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, గోపాల్ రావు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

**దేశంలో ఏర్పడ్డ మొదటి సంఘం ఏఐటియుసి**

**ఘనంగా ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవం**

**పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యదర్శి**

నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య): దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నల్లగొండ లో ఏఐటియుసి జెండాను పల్లా దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డి ఈ ఓ ఆఫీస్ వద్ద జెండా ఎగరవేసి అనంతరం జరిగిన సభలో దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించినదని అన్నారు. ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న ఏర్పాటు జరిగిన తర్వాత కార్మికుల కు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఘనత ఏఐటీయూసీ దే అని అన్నారు. అటు స్వాతంత్ర పోరాటం మరోవైపు కార్మిక చట్టాల సాధన కోసం జరిగిన పోరాటం దేశంలో మొదటిసారిగా ఏఐటియుసి నాయకత్వంలోనే జరిగాయని అన్నారు.




బ్రిటీష్ వాళ్ళు దేశాన్ని పరిపాలిస్తున్న కాలంలోనే కనీస వేతనాల చట్టం, సంఘం పెట్టుకొనే హక్కును సాధించిన ఘనత ఏఐటియూసి దే అని అన్నారు.

మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాల ని 4 కోడ్ లుగా మార్చి హక్కులు లేకుండా చేసి యాజమాన్యంలకు అనుకూలంగా చట్టాలు మార్పులు చేశారు అని ఆరోపించారు. నేడు కేంద్ర ప్రభుత్వం సంఘం పెట్టుకునే హక్కు లేకుండా వేతనాల కోసం సమ్మె చేసే హక్కు లేకుండా చట్టాలు మార్చడం విచారకరమని అన్నారు.దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం నిరంతరము రాజిలేని సమరశీల పోరాటాలు నడుపుతుందని అన్నారు. కాంటాక్ట్ వ్యవస్థ రద్దు కోసం కనీస వేతనాలు అమలు కోసం, ఉద్యోగ భద్రత కోసం రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు కె ఎస్ రెడ్డి, జిల్లా కోశాధికారి దొనకొండ వెంకన్న,డివిజన్ కార్యదర్శి విశ్వనాధుల లెనిన్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు గుండె రవి కార్యదర్శి రేవల్లి యాదయ్య, నరసింహ,మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జానీ,కృష్ణ,,పోతురాజు నాగరాజు ,కంభంపాటి జానయ్యా,,లక్ష్మయ్య, గిరి ,వీరయ్య,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. నల్లగొండ మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ వద్ద డి వెంకన్న సివిల్ సప్లై హమాలి యూనియన్ జెండాను కేస్ రెడ్డి ఎగరవేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## అకాల వర్షాలకు కూలిన ఇల్లును పరిశీలించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఇటీవల భారీ వర్షాలకు కూలిన నిరుపేద కుటుంబానికి చెందిన మోత్కూరు మల్లికార్జున ఇల్లు కూలిపోగా, అదే కాలనీ లో ఉంటున్న ఇక్కిరి కృష్ణవేణి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి శుక్రవారం నాడు మోత్కూరుకు వచ్చిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఈ ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబ చెందిన మల్లికార్జున కుటుంబానికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మద్దూర్ చేయాలని మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి, మున్సిపల్ కమీషనర్ కేసతీష్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి , డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, అంతటి నర్సయ్య మరిపల్లి యాదయ్య, బందెల రవి, బాబర్, తదితరులు పాల్గొన్నారు.

## 3,4 తేదీల్లో మెడికల్ ఎగ్జిబిషన్

**సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్యరంగంపై అవగాహన గురించి ఏర్పాటు చేసే మెడికల్ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**


**సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయలత**

**సూర్యాపేట, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
నవంబర్ మూడు,నాలుగు తేదీలలో సూర్యాపేట మెడికల్ కళా శాలలో నిర్వహించే మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జయలత శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ఈ మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సూర్యాపేటలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు హాజరుకావాలని ఆమె ఆహ్వానించారు.మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ కొత్తపల్లి లు హాజరవుతారని ఆమె వెల్లడించారు. నవంబర్ సోమవారం, మంగళ వారం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎగ్జిబిషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ వర్క్ షాపులు, ప్రాథమిక చికిత్స, సూచరింగ్, శరీర నిర్మాణ నమూనాలపై శిక్షణ, క్లినికల్ ప్రదర్శనలు, వివిధ వైద్య విభాగాలైన సర్జరీ, అనాటమీ, ఫాథాలజీ ద్వారా ప్రత్యక్ష ప్రదర్శన ఉంటాయని తెలిపారు. దీంతోపాటు వైద్య రంగాల నిపుణుల ఉపన్యాసాలు, సీనియర్ వైద్యులు, ప్రొఫెసర్లతో ముఖాముఖి ఉంటుందన్నారు. అంతేకాకుండా వివిధ ల్యాబ్ ల సందర్శన, అధునాతన ప్రయోగశాలలు, మ్యూజియం పరిశీలన



ఉంటుందని చెప్పారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కొరకు నీట్, యూజీ పరీక్షల కోసం ప్రిపేర్ అయ్యే విధానం, వైద్య విద్య కెరీర్ అవకాశాలపై మార్గదర్శకత్వం ఉంటుందని వివరించారు. వైద్య రంగం గురించి విపులంగా, వివరంగా తెలుసుకునే సదవకాశం ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 6300 177 677 నెంబర్‌లో సంప్రదించాలని సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ జయలత విజ్ఞప్తి చేశారు.



## బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**మోటకొండూరు,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ మూటకొండూరు మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజ్ర సంకల్పంతో దేశాన్ని ముక్కలు కాకుండా సంస్థానాలన్నీ ఒక్కటిగా దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్ అని అన్నారు.ఆటంకాలెన్ని ఎదురైన తన వాళ్ళే తనకు పెను సవాళ్ళు విసిరినా మొక్కవోని దీక్షతో దేశం కోసమే పని చేసిన ప్రజల మనిషి,నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించిన ధీరుడు,దేశంలో 550కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసిన ఉక్కు మనిషి,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికిన ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తండ కృష్ణ గాజుల బాలరాజు ,మల్గ అశోక్, పేరబోయిన నరేష్ ,ఆలేటి నాగరాజు, జివిలికపల్లి శ్రీను ,దేవరకొండ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన దాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

**మొంథా తుఫాన్ బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**ఎకరా వరికి 30వేలు, పత్తి, మిర్చి కి 50 వేలు ఇవ్వాలి**

**ఐకేపీ సెంటర్స్ సందర్శన, అఖిల భారత రైతు-కూలీ సంఘం డిమాండ్**

**జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన**

**ఏవో మోతిలాల్‌కు వినతిపత్రం**

**నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతులను, నిర్వసితులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని వివిధ ఐకేపీ కేంద్రాలను సందర్శించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఏ ఓ మోతిలాల్ కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాలా వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ.. మెంథా తుఫాన్ రెండు తెలుగు రాష్ట్రాల జనజీవనాన్ని అతలాకుతలం చేసిందని, వాగులు, వంకలు పొంగిపొర్లడం, రోడ్లు తెగిపోయి, వంతెనలు కొట్టుకపోయి, రవాణా వ్యవస్థ ధ్వంసం అయిపోయిందని, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని, ఇండ్లలోకి రెండు నుంచి ఐదు ఫీట్ల లోతుతో నీరు నిలిచిందని, రైలు,రోడ్డు మార్గాల రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని, మెంథా తుఫాను ప్రధానంగా రైతాంగాన్ని తీవ్రమైన సంక్షోభంలో పడవేసిందని అన్నారు. ప్రాణా నష్టం కూడా జరిగిందని తెలిపారు. నోటికొచ్చిన వరి పంట లక్షల




ఎకరాలలో నీట మునిగిపోయిందని, మొక్కజొన్న తడిసి నాణ్యత కోల్పోయిందని, పత్తి పంట ఏరటానికి రాకుండా పంట చేలలోనే తడిసి నల్లగా మారి మొలకెత్తి పరిస్థితి ఏర్పడిందని, ఒకవైపు అనావృష్టి మరోవైపు తీవ్రమైన మెంత తుఫాను రైతులను కోలుకోలేని దెబ్బ కొట్టిందని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయుటకు క్షేత్రస్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, పంటలబీమాలేక పోవడం వలన పూర్తిగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారంగా వరికి ఎకరా ఒక్కంటికి 30000, పత్తికి 50,000 రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని, తేమతో సంబంధం లేకుండా మార్కెట్కు వచ్చిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఇసుక మేటలు పెట్టిన భూములను చదును చేసి సేద్యానికి అనుకూలంగా తయారు చేయటానికి ఖర్చు అంచనా వేసి ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేయాలని, పూర్తిగా నష్టపోయిన మిరప



తోటలకు ఎకరాల 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరదలో కొట్టుకుపోయి మరణించిన కోళ్లు, గొర్లు, పశువులకు అంచనా కట్టి తగిన విధంగా నష్టపరిహారం అందజేయాలని, రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని, తెగిపోయిన రోడ్లను మరమ్మతు చేయాలని, నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన లో లెవెల్ వంతెనల స్థానంలో హై లెవెల్ వంతెనలను ఏర్పాటు చేయాలని, చనిపోయిన వారికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని. పైన తెలిపిన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు– కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, బీరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు కల్లూరి అయోధ్య, బొమ్మిడి నగేష్, బి. వి చారి, అంబటి నర్సయ్య, రావుల వీరేష్, బొమ్మపాల అశోక్, సరిత, వెంకట లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.




## రైల్వే అండర్ నీటిని వెంటనే తొలగించాలి


**స్థానిక రైల్వే స్టేషన్ ముందు విద్యార్థులతో సిపిఎం,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ధర్నా**

**రామన్నపేట, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
రామన్నపేట పరిధిలో కొమ్మాయిగూడెం మరియు సిరిపురం రైల్వే అండర్ పాస్ వంతెన వద్ద వర్షం మూలంగా నిలిచిపోయిన నీటిని తొలగించి విద్యార్థులు, గ్రామాల ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం సంబంధిత అధికారి పీడబ్ల్యూ కృష్ణకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్పాస్ వద్ద వర్షాలు పడినప్పుడు నీళ్లు నిలిచిపోయి నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, అప్పం సురేందర్, నాగటి లక్ష్మణ్, ఆకిటి శ్రీను, ఉన్న దత్తాద్రి, కుమారస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వివిధ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

**నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** పెండింగ్‌లో ఉన్న వివిధ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న భూ రికార్డులు, భూ భారతి, భూ వివాదల దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిమండలంలో పెండింగ్ ఫిర్యాదులను వారానికి ఒకసారి సమీక్షించాలని ,భూ సంబంధ వ్యవహారాల లో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలని,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు.సాదా బై నామల పై వచ్చిన ఫిర్యాదులను సైతం జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు.

అసైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని, రెవిన్యూ అధికారు లందరూ అంకితభావంతో, చిత్త శుద్ధితో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. మొంథా



తుఫాను సందర్భంగా భారీ వర్షాలతో చుట్టూ వరద నీరు చేరిన దేవరకొండ మండలం,కొమ్మేపల్లి ఎస్ టి గురుకుల పాఠశాల




విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించిన మండల ,డివిజన్ రెవెన్యూ అధికారులను ఆమె అభినందించారు. అదనపు కలెక్టర్. జే శ్రీనివాస్, స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహశీల్దార్లు ఉన్నారు.

## తనిఖీ కమిటీల పేరుతో ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయొద్దు

**పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**కోరుట్ల, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలో పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయుల కమిటీలు వేసి దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 మంది ఉపాధ్యాయులను తనిఖీ



కమిటీలు సభ్యులుగా వేసి విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగు ప్రభాకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ జిల్లాలో 10 తనిఖీ కమిటీలు దాదాపు 54 మంది ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం చివరి వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి వారు పనిచేసిన పాఠశాలకు దూరం కావడం వల్ల విద్యా బోధన కుంటుపడుతుంది అందుకే జిల్లాలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను భర్తీ చేసి తనిఖీలు చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా ప్రభాకర్ గారి సేవలను కొనియాడారు అనంతరం ప్రభాకర్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ కిషన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రావు తిరుపతి ఉపాధ్యాయులు శోభన్ అనిత వేణు గోపాల్ మహేందర్ రమేష్ ఆలీం వాసు తిరుపతి అక్బర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చు

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**
బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలకు సూచించారు.ఇందుకుగాను రెగ్యులర్‌గా పాఠశాలకు హాజరు కావాలని అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా,తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఫేస్ రికగ్నిషన్ ఆప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 9 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు. అంతేకాక పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలబడవచ్చని, అప్పుడే



ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, తదితరులు ఉన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటి

**పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2k రన్‌లో పాల్గొన్నా పోలీసు అధికారులు విద్యార్థులు యువకులు**

**గట్టుప్పల, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రం లో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫార్ యూనిటి 2 కే రన్‌ను ఏ ఎస్ఐ అంజయ్య జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు అధికారులు యువకులు విద్యార్థులు స్థానిక పెద్దలు 2 కే రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఏ ఎస్ఐ ఆంజయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు.. భారతదేశ ఐక్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి ప్రజలందరిని ఐక్యంగా ఉంచాలనే ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన ఆశయం నేటికి మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. రన్ ఫార్ యూనీటి ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సుదర్శన్,సతీష్, అఫ్రిన్,ఝన్సీ,రావుల ఎలప్ప,చిలువేరు దుర్గయ్య, బిమాగాని మల్లేశం, బొల్లెపల్లి వెంకటేశం,పగిల్లా శంకర్, మనోజ్ ,సందీప్,కొంగరి పాండు,అబ్బాస్ నవీన్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** శుక్రవారం నాడు నేరేడుగొమ్ము మండలంలోని ఉమ్మడి తిమ్మాపురం గ్రామ పంచాయతీ అయిన (మాలోనిబావి )గ్రామానికీ చెందిన శ్రీమతి యర్ర రాధ వెంకటయ్య గార్ల కుమార్తె (అనూష హరిప్రసాద్) ల హైదరాబాద్ లోని హయత్ నగర్ ప్రాంతంలో పద్మావతి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు &



పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఎమ్మెల్సీ ఎల్.రమణ కుమారుడి వివాహంలో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ కరింనగర్ శాసన మండలి సభ్యులు ఎల్.రమణ కుమారుడు కార్తికేయుయసశ్విని గార్ల వివాహం శంషాబాద్ లోని ఎస్ ఎస్ కన్వేషన్ హాల్ లో జరుగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజి మంత్రి వర్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి


**దేవరకొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** శుక్రవారం నాడు చందంపేట మండల కేంద్రానికి చెందిన శ్రీమతి జబ్బు శివలీల నిరంజన్ గార్ల కుమార్తె (నిశాంతి) హైదారాబాద్ లోని చంపాపేట్ ప్రాంతంలోని మంద యాదవరెడ్డి గార్డెన్స్ లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమంలో



పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మన్ ఈ కార్యక్రమంలో జబ్బు రాములు, ఆంజనేయులు, అంజి, చిన నిరంజన్, పెద్దులు, గెలమోని వెంకటయ్య, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వద్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** చందంపేట మండలం పోలేపల్లి స్టేజ్ దగ్గర ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వివాహ కార్యక్రమంలో పాల్గొని



నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్.. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## 12వ బెటాలియన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవం

**నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** 12వ బెటాలియన్ అన్నపర్తిలో కమాండెంట్ కె.వీరయ్య ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రతి సంవత్సరం అక్టోబరు 31 న జయంతి జరుపుకుంటాము. భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్, భాయ్ లడ్బా, ఝువేర్‌భాయ్ దంపతులకు 1875, అక్టోబరు 31 న గుజరాత్ లోని నాడియార్‌లో జన్మించారు.






ఇతను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలను భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషి చేసిన ప్రముఖుడిగా పేరుపొందారు. దేశంలోని ప్రజల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి కృషి చేశారన్నారు. అనంతరం భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహెూదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వార సత్వ సంపద నాకు గర్వకారణం అంటూ ప్రతి ఒక్కరితో దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవా నిరతితో ఉంటానని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

శుక్రవారం మనము ఈ మహానుభావుడి జయంతి జరుపుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న ఆర్ఐలు,అర్ ఏస్ ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

**-జూబ్లీహిల్స్‌లో వన్ సైడ్ ఎలక్షన్**

**-జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో జోరుగా పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తో కలిసి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డోర్ టు డోర్ ప్రచారంనిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో వన్ సైడ్ ఎలక్షన్ అని ఆయన అన్నారు.-నవీన్ యాదవ్ ఒక వీధి రౌడీ అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ మాగంటి సునీత విజయం సాధించాలనే లక్ష్యంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరాబండ లో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటును బిఆర్ఎస్ పార్టీకి వేయించాలంటూ మనందరం కలిసికట్టుగా కష్టపడదాం అని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలు కూడా ఈసారి మాగంటి సునీత గారినే గెలిపిస్తాం,బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాము అంటూ నినాదాలు చేశారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు మాగంటి సునీత ని గెలిపించాలి.బిఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసింది అని పేర్కొన్నారు.ప్రజలకు కెసిఆర్ హయాంలో జరిగిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలు కూడా విస్తృతంగా స్పందించి, మాగంటి సునీత కి తమ మద్దతును ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# 2 కె రన్ ప్రారంభించి పాల్గొన్న కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్

**దేవరకొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** జాతీయ ఐక్యత దినోత్సవం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ యూనిటీ కార్యక్రమంలో బాగంగా 2 కె రన్ కార్యక్రమం శుక్రవారం నాడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కొండలపాడు స్టేజి వరకు 2కే రన్ కొనసాగినది




కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఎస్సై అజ్మీర రమేష్ కలసి జెండా ఊపి ప్రారంభించి, పోలీస్ సిబ్బంది,స్థానిక యువత, విద్యార్థిని విద్యార్థులు,ఇతర అధికారులు దాదాపు 100 మందితో కలిసి దేశ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ సర్దార్ వల్లభాయి పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, 550 కి పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయుటకు దృడ సంకల్పంతో ఏలాంటి వత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అన్నారు. అతని 150 వ జయంతి సందర్భంగా మనందరం ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత దేశ భక్తితో కలిసి ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ హెడ్ కానిస్టేబుల్ మూర్తిలింగం హేము నాయక్ భాస్కర్ శీను చిన్న తర్వాత పోలీసు సిబ్బంది మహిళా పోలీసులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఆడెపు సతీష్‌ను పరామర్శించిన డాక్టర్ వెంకట్ రెడ్డి పాల్వాయి

**దేవరకొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** పీఏ పల్లి మండలం దుగ్యాల గ్రామానికి చెందిన పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఆడపు సతీష్ తండ్రి ఆడెపు వెంకటయ్య ఇటీవల బైకు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వెంకటరెడ్డి పాల్వాయి గురువారంరోజు రాత్రి దుగ్యాల గ్రామంలోని వారి స్వగృహంలో ఆడెపు సతీష్‌ని పరామర్శించి బైక్ ప్రమాదం గల విషయాలు తెలుసుకొని మరణించినటువంటి వెంకటయ్య ఆత్మ శాంతించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ యువకుడైనటువంటి సతీష్ కు మనోధైర్యాన్ని కల్పిస్తు అండగా ఉంటానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మాజీ సర్పంచ్ ముత్తయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనపురం శంకర్ మద్దిమడుగు శ్రీనివాస్, వంగాల శ్రీనివాస్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బొల్లిగొర్ల కోటేష్ యాదవ్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పిఆర్‌టియు నూతన ప్రధాన కార్యదర్శిగా చింతకాయల పుల్లయ్య.

**నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** కట్టంగూరు మండలం చెరువు అన్నారం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చింతకాయల పుల్లయ్య పి ఆర్ టి యు టి ఎస్ కట్టంగూర్ మండల శాఖ నూతన ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్ రావు,మండల విద్యాధికారి అంబటి అంజయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందిచడం జరిగినది అని పి ఆర్ టి యు టి ఎస్ కట్టంగూరు మండల శాఖ అధ్యక్షులు నిమ్మనగోటి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు చింతకాయల పుల్లయ్య ని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాలలో పి ఆర్ టి యు సంఘం అనేది చాలా పెద్ద సంఘం కనుక సంఘ బాధ్యులు ఉపాధ్యాయ సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయ సమస్యల సాధనకు కృషి చేస్తూ,



ఉపాధ్యాయులకు మంచి సేవలను అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ చలపతి, మండల ఏపీవో కడియం రామ్మోహన్, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్ని శ్రీనివాస్, విట్టల్,మండల అసోసియేట్ అధ్యక్షులు చెందపాక నరేష్ పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న 8500కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**దేవరకొండ, అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):** ఏబీవీపీ కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్య



సిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న



8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు

ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, దినేష్, విక్రమ్, చందు, వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**నల్లగొండ,అక్టోబర్ 31 (వార్త వేదిక సూర్య):**

వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఆరబెట్టుకుని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి మిల్లులు పంపిస్తామని చెప్పారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, అనుముల (హాలియా) మండలం, రామడుగు లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు.ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, 17% తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**